

# ఇదో దారి

- పి. యస్వీ. రమణశాస్త్రి.

ఓ శనివారం మధ్యాహ్నం ఆఫీసు విడిచిపెట్టే వేళకి—

హఠాత్తుగా వూడిపడ్డాడు, విశ్వనాథం.

వూడి పడ్డాడూ అంటే.,

ఆకాశం అంత, ఎత్తువిూంచో, దూరం మిూంచోవి, కాదు గానీ —

తత్తుల్యమే!

ఎంచాతా, అంటే —

నాలుగడుగు లేస్తే, దొరికే, ఆఫీసులోనే, వస్తున్నా.

మా వీధినుంచి, రెండు వీధులు దాటితే, ఒచ్చే ఇంట్లోనే, కాపరం వుంటోన్నా.,

వాణ్ణి కలుసుకునీ, పట్టుమని పది నిముషాలు మాట్లాడిన్నీ.,

మూణ్ణెల్ల చిల్లరయింది!

చేస్తోన్న ఉద్యోగంలో, చేవలేదనీ,

ముండభరణంలా, ఒస్తోన్న జీతపు రాళ్ళల్లో, జీవం లేదనీ,

సంవత్సర వయిూ

చేవగల, క(రలి వ్యాపారం, మొదలెట్టిన్నాంచీ,

ఆకాశ వంత ఎత్తూ, చుక్కలంత దూర వూ, అయిపోయేడు!

సంవత్సరం క్రితం, వాడి అత్తగారు, హరీమంటూ, కూతురి పేర, ఒదిలేసి పోయిన, పాతిక ముప్పయి తులాల బంగారాన్నీ.,

పనీ, పాటూ, లేకుండా బలాదూరుగా, తిరుగుతూ ఉన్న, వాడి, పాతికేళ్ళ తమ్ముణ్ణీ., పెట్టుబడిగా పెట్టి, ప్రారంభించిన, వ్యాపారం,

ఆర్నెల్లకే, మాంచి ఒళ్ళుచేసి, సంవత్సరం తిరక్కుండానే, పెళ్ళి కెదిగిపోయి కూర్చున్న ఆడపిల్లలా, ఫెళఫెళ్ళాడ్డంతో—

ఆ రంధిలో పడి, కొట్టుకుపోతోన్న, విశ్వనాధాన్ని, చూట్టమే గగనమయిపోయిన తరుణంలో, అతస్మాత్తుగా, అలా వూడిపట్టంతో.,

చిన్నప్పట్నుంచీ, చెట్టాపట్టా లేసుకుని, తిరిగిన, నా స్నేహితుణ్ణి, తీరుబాటు సమయంలో, కలుసుకున్నానే, న్న, ఆనందం కన్నా.,

దారితప్పి ఇలా వచ్చేడేవిటా, న్న, అనుమానంతో, కూడిన ఆశ్చర్యమే ఎక్కువయింది.

నా అనుమానం నిజం కాకపోతే, కదే లేదు!

"దుకాణం కట్టేసినట్టేనా?" అన్నాడు ఒస్తూనే.

"ఇవాళ్టికి" అన్నాను, అప్పటికే, కట్టేసిన ఫైళ్ళు బీరువాలో పెడూ.

"రేపూ వుందా కొలువూ?"

"చేస్తే లేకే వీ, ఒద్దనే దెవరూ?" ఫ్లాస్కులో మిగిలిపోయిన కాఫీ కప్పులో పోసి, నా కప్పు అందిస్తూ, అన్నాన్నప్పుతూ.

"నేను" అన్నాడు, కప్పు తీసుకుంటూ.

"ఏవిటి విశేషవూ?"

"చెప్తా — ముందు నువ్వు బయల్దేరగా"

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధ సినిమా వార పత్రిక

ఊరగాయలకు అమూల్యమైన మూనెలు
అన్‌మార్కు గాంచిన
A. S. బ్రాండ్ పప్పు నూనె
మేన్షన్ బ్రాండ్ నువ్వుల నూనె
16, 4, 2 కిలో డబ్బాలలో ప్యాకింగ్ చేయబడుచున్నవి.
★ 1—3—166, రాజా సెందిలియార్ స్ట్రీట్, కలాసిగూడ, సికింద్రాబాద్, ఫోన్: 76160.
Manufacturers స్థాపితం: 1910
అంబటి సుబ్బన్న & కో; సామర్లకోట

చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేక మైనది
చర్మ వైద్యులు మరియు సౌందర్య సలహాదారులచే ఆమోదించబడింది

అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని మీరు కలలుకనే ముఖ వర్చస్సు పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యం పై పై మెరుపు కలిగిస్తుంది. శుభ్రపరుస్తుంది. చర్మపోషకము మరియు టానిక్, ఫ్లోరోజోన్, మొటిమలు మచ్చలు ముడుతలు పోగొట్టి చర్మానికి నవ్యరూపం ఇస్తుంది
ఫ్లోరోజోన్
కాన్సంట్రేటెడ్ క్రీమ్ & లోషన్
హైజీనిక్ రిసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్టు బాక్సు 1192, బొంబాయి 400 007
ప్రముఖ కెమిస్టుల & దుకాణాలలో లభిస్తుంది


అన్నాడు శేనూ.

రోడ్డుమీద కొచ్చాక —

"రేపేం పన్లేదుగా?" అడిగాడు, నడుస్తూ.

"పెద్దగా ఏం లేదు"

"రేపూ — పరుగుడు తోటొకటి బేరం చెయ్య బోతున్నాను" అన్నాడు.

ఆ విషయం, నాతో ముచ్చటించాల్సిన, అవసరం ఏం వచ్చిందో, అంతుపట్టలేదు, నా కా క్షణంలో. అయితే ఆ భావం కనపణ్ణీయకుండా.,

"ఏమాత్రం ఖరీద్దేం?" అడిగాడు.

"లక్షా ఏభయి వేలు."

వేలని దాటి లక్షలమీద, పరుగెడుతోందన్న సంగతి, వాడి ముఖస్థా వినటం అదే.

"మన కే మాత్రం కిడుతుందేం?" అడిగాక, అడక్కూడన్దడిగేనేమో ననిపించింది.

"అంతకంతానూ"

"అన్నీ చూసుకున్నావా?"

లేకపోతే మునిగిపోతావు సుమా, న్న ధోరణిలో ఉంది, నా అడగటం.

"అందుకే, నువ్వోసా రావాలి."

"నే నెందుకూ?"

"వ్యవహారాల్లో — ఒకళ్ళకి మరొకళ్ళుంటే, నజావుగా జరుగుతుందనీ"

"నిజ వే. కానీ, ఈ వ్యవహారంలో, అనుభవ వున్న వాళ్ళనీ సుకెళ్తే మంచిది కదా?"

మధ్యని నన్నెందు కిరికించడ వూ అన్న ధ్వనితోటే, అన్నాను.

"అనుభవ మున్న వాళ్ళతో, వ్యవహారాలోపట్టాన తెగవు. అదీ, నా అనుభవం."

నన్నే రమ్మనటంలో, పెడుద్దేశ వేదిటాన్నది, అంతుచిక్కక, ఆలోచిస్తూ, నడుస్తున్నాను.

"పెద్ద తోట కదా. వాళ్ళ దగ్గరున్న పట్టాబట్టే, తోట సరిగ్గా ఉందో లేదో, సర్వే హద్దులూ అవీ, తిన్నగా ఉన్నాయో లేవో, నువ్వయితే, సరిగ్గా చూసి చెప్తావు కదానీ—"

దాచిన ముంతనీ బయటికి తీశా డిప్పటికి,!

వ్యాపార ధోరణిలో, అలా వుండాల్సిందే. తప్పు లేదు.

కానీ—

స్నేహాన్ని కూడా కేపిటలైజ్ చేసుకోవడం, ఎందుకో, సహించలేకపోయాను.

పైగా —

"నీ కష్టం నేనుంచుకోన్లే" అన్నాడు.

ఇంత మవునంగా ఉంటే, మళ్ళీ ఏమంటాడో నన్న భయం వేసి,

"నువ్వుంచుకోలేనంత కష్టం వేవీ లేదుగానందులో. సరే — అలాగే ఒస్తాను" అన్నాను చప్పున.

"ఈ రాత్రికల్లా ఉండాలి మన పక్కడ" అన్నాడు.

"రేపు ఉదయమే వెళితే చాలదూ? రాత్రెళ్ళి చీకటిలో మనం చేసేదేవుంది? ఏవూరేం?"

"ఎలమంచి లవతల, తిమ్మాపురం. కరణం మునసబులూ, కావలసిన వూరి పెద్దలూ, రాత్రుళ్ళే దొరుకుతారు పల్లెటూళ్ళలో."

పల్లెటూళ్ళ భోగట్టా వాకు చెప్తున్నాడు.

"ఆ ఫిర్యా అంతా నే ఎరిగిందేలే" అన్నాను.

"ఈ రాత్రికి, బేరం కుదిరిపోతే, అక్కడికక్కడే బయానా ఇచ్చేసి ఖాయ పెట్టేసుకోవడమే"

"రాత్రికి రాత్రే?"

"తెల్లారితే, చెయ్యి మారిపోదూ?"

'తోటచూడకుండా, ఖరీదేలా అంచనావేస్తావూ?'

"తమ్ముడెళ్ళి చూశ్నావూ, తొలి విడత మాటా డవూ, అయిందప్పుడే."

"వూహూ."

"చాలా మంది తిరుగుతున్నారట తోటచుట్టూ ఈ రాత్రి కొచ్చి ఖాయ పరుచుకోకపోతే, కానుకూర్పు పేది లేదన్నాట్ట మధ్యవర్తి."

"ఇందులో మధ్యవర్తి కూడానా?"

"మధ్యవర్తితోనే మనకి సంబంధం."

"మరి — తోట స్వంతదారో?"

"బేరానికీ, అతనికీ సంబంధం ఉండదు— అప్పటికీ, అతని ధర, మధ్యవర్తి దగ్గర, ఖాయపడి పోతోంది."

నాకేం తలా తోకా అందలేదు.

సరే వాడి వ్యురాకు లేవో వాడే పడతాడూ, మన కెందుకు లెమ్మనీ,

"పదయితే ఇలా బయలు ల్దేరీడవేవా ఇంట్లో నో ముక్క"

"చెప్పేసి, నువ్వు సిద్ధంగా ఉండు. నాలుగు గంటల కుంది బస్సు. అందులో వెళదాం" అని, వాడనే వేళకి, మా వీది మలుపులో కొచ్చాం.

"నో అరగంటలో వచ్చేస్తా న్నేను" అంటూ వెళ్ళి పోయాడు.

ఎందుకో, నాకీ వ్యవహారంలో, అంత దూర్వాలనిపించ లేదు.

నో అర గంటలో ఏదన్నా అవాంతరం వచ్చి పడి, నన్ను వెళ్ళనీకుండా, అడ్డు పడితే, బాగుండునని అనిపించింది.

అరగంటా గడిచింది.

ఏ అవాంతరవూ రాలేదు.

వాడు మాత్రం టంచనుగా వచ్చాడు.

ఇహ తప్పేదేం ఉందీ.

బయలుదేరాం.

* * *

వైశాఖ మాసపు పొద్దేమో, మే నాపూరు రోడ్డు దగ్గిర బస్సు దిగేటప్పటికి, ఇంకా బాగా మిగిలుంది.

బస్సులో కుత కుత లాడిపోయిన వంటికి, చల్లటి గాలి, తగిలేసరికి, ప్రాణం లేచొచ్చి నట్లుంది!

తిమ్మాపురం వూరికి రోడ్డు మీంచి తిరిగే మలుపులో ఉన్న, ఖానా గట్టుమీద కూర్చున్న ముగ్గురిలోనొకడు మేం బస్సు దిగీ దిగ్గానే ఎదురొచ్చి

"నమస్కార వండీ విశ్వనాథంగారూ! నేను గుర్తు న్నానా?" అడిగాడు విశ్వనాథాన్ని.

మొదట్లో, విశ్వనాథం మొహం చూస్తే అడిగినత నెవరో, గుర్తుకు రానట్టే ఉంది.

"ఆర్నెల్లనలేదు బోనంగి దగ్గిర తోటలో తమరు నాటా పుచ్చుకునీ. ఇంతలోనే మరిచి పోయారూ? నే నండీ. రామకోటయ్యనీ" అని ఆవతలి వ్యక్తి అనేటప్పటికి, మేం ఖానా దగ్గిర కొచ్చాం.

మిగిలిన ఇద్దరూ లేచి మంచున్నారు అప్పటికే మేం రావడం చూసి.

"క్షమించాలి. గుర్తు పట్టలేక పోయాను. కులా సాగా ఉనారా? ఆ తరవాత మీరు కనపడనేలేదు" అన్నాడు విశ్వనాథం.

కాని, నా కనుమానమే, విశ్వనాథం అవతలి మనిషిని అంత చప్పున గుర్తు పట్టాడంటే.

"ఏదీ, ఆ తరవాత ఈ ప్రాంతాలకి రావటం మళ్ళీ ఇదే—ఎలా ఉంది వ్యాపారవూ? బోనంగి తోటలో మీకు బాగా కిట్టుబాటయ్యేవా? చాలా చవగ్గా వచ్చింది మీ కందులో నాటా."

ఇంకా ఏం అనునో, అడ్డేశాడు విశ్వనాథం.

"ఫరవాలేదు లెండి. నష్టం రాకపోతే చాలు లాభం రాకపోయినా" అన్నాడు వ్యాపార లౌక్యంతో.

నేను ఆ ముగ్గుర్నీ మార్చి మార్చి చూస్తున్నాను.

"ఆ. వీరూ సిద్దప్పగారనీ. వెలగ్లారు. ఈ ప్రాంతాల్లో చాలా తోటలు అమ్మేరీ పది రోజుల్లోనూ. ఈ తోటా అయిపోయాదే మొన్నటికి మీ తమ్ముడు నా కంట పడకపోతే. చాలా కాకతాళీయంగా జరిగింది లెండి మీ తమ్ముడిని నేను చూట్నవూ, గుర్తు పట్టటవూ"

నేను ఆ రామకోటయ్య మాటల్ని పట్టించు కోవటం లేదు. ఆ సిద్దప్పగార్ని చూస్తున్నాను.

"చెప్పాడు" అన్నాడు విశ్వనాథం.

"సిద్దప్పగారూ! విశ్వనాథం గురించి చెప్పాను కదా ఈయనే" అన్నాడు రామకోటయ్య.

"నమస్కారమండీ. రామకోటయ్యగారు ఆపకపోతే మేమీ పాటికి, తిరుగు ప్రయాణంలో ఉండే వాళ్ళం" అప్పటికి నోరు విప్పాడు సిద్దప్ప.

మనిషిలో కనపడే మృదుత్వం మాటలో విని పించలే దెందుచేతో.

"వీరూ" నా వంక చూస్తూ, అడిగాడు సిద్దప్ప.

ఆ అడగటంలో 'వీన్నెందుకు తీసుకొచ్చారూ' అన్న అనుమానపు ధోరణి కొట్టొస్తూంది.

"ఈయనా, శీతారామమూర్తనీ, నా చిన్ననాటి స్నేహితుడు. తాలూకా సర్వేయరుగా" అని చెబు తూన్న, విశ్వనాథం మాటల కడ్డొచ్చి

"వెనకా, వీరు మీతో వచ్చినట్టు లేదే" అన్నాడు రామకోటయ్య.

"రాలేదు లెండి. ఇప్పుడుకూడా రేపు ఆదివారం సెలవు కదానీ, సరదాగా బయలుదేరాను" అన్నాను కల్పించుకుని.

అంతకు మించి, మరోటేం లేదని, వాళ్ళను కోవాలనీ.

కాని, సిద్దప్ప మొహం చూస్తే ఆ అనుకున్నట్టేం కనిపించడం లేదు.

"పదండి బంగళా కెళ్ళి మాట్లాడుకుందాం" ఇప్పటి దాకా నోరు మెదపని, ఆ మూడో మనిషి అన్నాడు.

"రహాదారీ బంగళాలో మకాం చేశాం. పదండి వెళదాం" రామకోటయ్య దారి తీశాను.


వూరికి దూరంగా, ఉన్న రహాదారీ బంగళా, రోడ్డుకి చాలా దగ్గిర్లోనే ఉంది.

పది నిమిషాలు పడిక లేదూ, వాళ్ళు మాట్లాడు కునే మాటల్లో నేను తల దూర్చలేదు.

వాళ్ళే కాక. రహాదారీ బంగళాలో ఎందుకు

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యుల వారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.




మీకు బేబి/బాబు కా - లా

ఆపరేషన్, ఇతర వైద్య వికల్పులచే నిరా- శెందిన సోదరీమణులు అనేకులు మా వలనే లచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్ర ములు కలవు. స్త్రీ పురుష సంధ్యాదోషనివా రణ నిపుణులు. ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రెల్వే స్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2

## పునః ప్రారంభము జూన్ 3 వ తారీఖు నుండి!

హల్లో! ఏమిటి మీరు ఆలోచిస్తున్నారు?

మీ పిల్లల చదువు గురించేనా?

ఆ... ఆ... ఇకవద్దు మీ ఆ ఆ చన

ఇక మీకు వద్దు ఆ చింత --- మేము వున్నాము మీ చెంత

1962 సం. లో మీ పిల్లల కోసం ఈ సంస్థను స్థాపించాము. మీ ఆదరాభిమానాలతో మీ చిన్నారుల భవిష్యత్తుకు బాటలు తీర్చి దిద్దుతూ దినదిన ప్రవర్ధమానంగా వెలుగుబాటలోకి సాగిపోతోంది.

సైనికస్కూలు కోరుకొండ, డెహరాడన్ మిలిటరీ కాలేజి, పబ్లిక్ స్కూల్సులో ప్రవేశమునకు కేంద్ర స్కాలర్‌షిప్ పరీక్షలు, తాడికొండ, సర్వేల్లి, కొడిగన్‌హల్లి, వికారాబాద్ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్సు ప్రవేశ పరీక్షలకు, మొదలయిన కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారతదేశము నందలి ప్రప్రథమ సంస్థ.

స్థాపితం: 1962 ఫోన్: 22084



## శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

రింగ్‌రోడ్ లలితానంద నగర్,

నవభారత్ గెస్ట్‌హౌస్ దగ్గర,

గుంటూరు-522 006.

పట్టణ వాతావరణమునకు దూరంగా ప్రశాంత వాతావరణములో బాలబాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు కలదు.

## నర్సరీ నుండి మెట్రిక్ వరకు

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలో బోధన

స్థానికులకు స్కూలు బస్సు సౌకర్యము కలదు.

వివరములకు వెంటనే ఉచిత ప్రాస్‌పెక్టస్‌కై వ్రాయండి.

ప్రిన్సిపాల్: యం. వి పూర్ణచందరావు

డైరెక్టర్: యం. వి. రామకృష్ణారావు

Applications are invited from experienced teachers to teach English medium classes. Preference will be given to Anglo-Indians, Tamilians and Keralites.


ముకాం చేశారా న్న ఆలోచనే నాకు.

బంగళా చేరుకునేటప్పటికి సన్నగా చీకటి పడింది. బంగళా వెనక నుంచీ, పున్నమి చంద్రుడు అప్పుడే మొలుస్తున్నాడు.

ముందు ఆవరణలో ఉన్న నీళ్ళ బావి చూసేసరికి, మరో ఆలోచనలేకుండా స్నానానికి సిద్ధమయ్యాను. ఆఖరి బాల్చీ నెత్తిమీంచి ఒంపుకుంటూన్నప్పుడు కళ్ళ ముందు ధారగా పడే నీళ్ళల్లోంచి, మసక మసగ్గా,

నూతి పక్కనుంచి బంగళా వెనక్కి, ఒక మనిషి వెళ్ళడం అవుపించింది.

ఒక ఆడమనిషిని నేను గుర్తు పట్టే వేళకి, ఆ మనిషి నిదానంగా నేను చూసిన చూపుకి అందలేదు.

స్నానం కానిచ్చి బంగళా అరుగు మీదికి వెళ్ళి చేరేటప్పటికి, నలుగురూ వ్యవహారంలో దీర్ఘంగా మునిగున్నారు.

అందులో కుర్చీ నేను ఆక్రమించుకునేటప్పటికి పొగలు గక్కుతూన్న కాఫీ అందించాయి, నా వెనక నుంచి, గాజుల చేతులు.

అందుకుని వెనక్కి తిరిగి చూసేటప్పటికి చీకట్లో కరిగి పోయే మల్లెపూల దండ కనిపించింది.

ఆవరణలో ఉన్న చెట్ల సందుల్లోంచి వీలు చేసుకుని, మచ్చలు మచ్చలుగా పడుతూన్న వెన్నెల మెల్లెక్కుతూ అరుగు మీద కొస్తూంది.

కాఫీ చప్పరిస్తూ నా ముందు కూర్చున్న, నలుగురి మాటలు వింటున్నాను కానీ, నా దృష్టి అంతా వెనక చీకట్లో కరిగిపోయిన మల్లె పూల మీదేఉంది.

లక్షా పాతిక వేలకి ఖాయపరచమని ప్రాధేయ పడుతున్నాడు విశ్వనాథం.

"రామకోటయ్య చెబుతున్నాడని, పది వేలు తగ్గించాను కానీ, ఇహ నా వల్ల కాదు మరి" అన్నాడు సిద్ధప్ప.

ఆ మాట తీరు చూస్తే, ఎందుకో అతను నెల్లూరు ప్రాంతం వాడిలా అనిపించటం లేదు.

'వాడన్నదీ కాదు, మీ రన్నదీ కాదు, మధ్యస్తంగా లక్షాముప్ఫయి వేలకి ఖాయపరిచేయండి" అన్నాను నేనొచ్చినందుకు సార్థకతగా.

''సిద్ధప్పగారూ! ఆయనన్న మాట బాగుంది ఇహ ఒప్పేసుకోండి. అయ్యా విశ్వనాథగారూ! నాలుగో వంతు ఇప్పుడిచ్చేయాలి. కొట్టడం ప్రారంభించి ప్రోజున రెండొంతులూ, చివర లోడు ఎక్కించే ముందు ఆఖరి వంతూ ఇచ్చేలా కాగితాలు రాసి సిద్ధంగా ఉన్నాయి. మీరు మాటాడకుండా కానీయండి" అన్నాడు రామకోటయ్య.

ఆ ఒందరపాటు చూస్తే,

పీటలో గేదెని పెట్టి బేరమాడు తున్నట్టనిపించి,

"మీ రన్నాక తిరుగేముందీ అలాగే రేపుదయానే తోట నో సారి చూసీ" ఇంకా నా మాట పూర్తి గాకుండానే.

"ఎల్లుండి కోర్తు వేళకల్లా కావలిలో సిద్ధంగా ఉండాలి సిద్ధప్పగారు. తెల్లారీ, ఎలమంచిల్లో రైలెక్కాస్తేనే కుదర్దు" అన్నాడా మూడో మనిషి ఇప్పు

మంటూ.

"దివ్యంగా మాడొచ్చు. తెల్లారేసరికి లారీలు తీసుకొచ్చుకుంటే ఎక్కడానికి సిద్ధంగా ఉంది తోట రెండు మూడు సార్లు తోట చుట్టూ తిరిగి చంక లెగరేసుకుంటూ వెళ్ళాడు వీళ్ళ తమ్ముడు చెప్పలేదు టండీ విశ్వనాథంగారూ" అన్నాడు రామకోటయ్య.

"చెప్పాడు చెప్పాడు" తల వూపాడు విశ్వనాథం.

"చెప్పాడనుకోండి అయినప్పటికీ, నో సారీ." వదలకుండా అంటున్న సిద్ధప్పని

"కుదర్దు ఈ వ్యవహారం తేలేలా లేదు మళ్ళీ వచ్చినప్పుడుచూసుకుందాం రామకోటయ్య" అని నా వైపు చూసి చిరచిర లాడాడు సిద్ధప్ప.

"మీరు రుండండి సిద్ధప్పగారూ! ఈ విశ్వనాథం మన క్కావలసిన వాడు." అని అక్కర్లేని వాడిలా నన్నో చూపు చూసి,

"అయ్యా, ఈ వ్యవహారాల్లో మీకు బొత్తిగా అనుభవం లేనట్టుంది చూస్తుంటే ఒక్కనిమిషం ఆలస్యం చేస్తే రెప్ప పాటులో చెయ్యి దాటిపోతుంది. లక్షణమైన తోట—చూస్తే నంటూరా పదండి చూసొద్దాం" అంటూ లేచాడు రామకోటయ్య.

"కొనేవాడు వాడూ—వాడు చూసుకోవాలి కానీ, మధ్య నేనెందుకూ?" అన్నాను

"అయితే నో పన్జేద్దాం విశ్వనాథంగారూ.. మీరూ సిద్ధప్పగారూ ఇలా తోట చూసెళ్ళండి. నే నున్నూ మూర్తిగారున్నూ ఇలా వూళ్ళొకెళ్ళి కరణం గార్ని కలిసికాయితాలు రాయించుకుస్తాం" అన్నాడు రామకోటయ్య.

"బాగుందా మాట. నువ్వెళ్ళి ఆ వ్యవహారం చూడు ఈ లోతల నేను తోట చూస్తాను" అన్నాడు విశ్వనాథం.

నా నే నేం అంటే ఏమవుతుందో, ఏ మాటాడ కుండా లేచాను.

వూళ్ళో నడుస్తున్నంతసేపూ,

ఈ చేత్తో తోటలు కొని ఆ చేత్తో అమ్మేస్తున్న సిద్ధప్పగారి వ్యాపార నైపుణ్యమూ అటు నెల్లూరు మండలం నుంచి ఇటు కోస్తా మండలాల చివరి అంచు వరకూ విస్తరిల్లి తేజరిల్లుతున్న వారి ప్రతిభా పాటవాలూ ఉన్నత రాజకీయ పదవుల్లో ఉన్న వారి బంధువుల వలన వారికి లభించిన విశేషమైన పలుకు బడీ,

నా చెవులు చిల్లులు పడేంత పెద్ద గొంతుతో ఏకరువు పెడుతూనే ఉన్నాడు రామకోటయ్య.

సిద్ధప్పగారి విశ్వరూపం నాకు పూర్తిగా గోచరించే వేళకి.,

వూరుచే రడమూ, కరణంగారి గుమ్మా లెక్కడమూ జరిగాయి.

సంగతంతా, రామకోటయ్య నోటమ్మట విన్నాక "పదెకరాల తోట లక్షా ముప్పయి వేలకే— నక్కన్తొకొచ్చారు బాబూ మీరూ, ఏ కళ నున్నాడో సిద్ధప్పగారు — ఒక్కసారి యిరవయి వేలకి దిగాడూ. మాట్లాడకుండా ఖాయపెట్టేసుకోండి" అన్నాడు కరణం.

"పట్టా ప్రకారం తోట నోసారి ..." నా మాట పూర్తి కాకుండానే.,

"పోయింది పోగా — ఆ భీమశంకరంగారి కున్నది ఆ పదెకరాల పరుగుడు తోట ఒక్కటే" కరణం అన్న మాటతోగాని.,

ఆ తోటకి స్వంతదారు సిద్ధప్పగారు కాదన్న విషయం తెలిసే లేదు.

అప్పటికే రాయించి, రామ కోటయ్య చేతిలో సిద్ధంగా ఉన్న, ఎగ్రిమెంటు కాగితాన్ని, కరణంగారు, లాంతరు వెలుగులో, పైపైని చూసి.,

"క్షేమంగ్గా ఉంది — వ్యవహారం న్యాయబద్ధంగా ఉంది — కానీయండి" అని రామకోటయ్యవేపు తిరిగి —

"సిద్ధప్పగా ర్నోసారి కలవాలని రెండుసార్లొచ్చా నయ్యా బంగళాకి. దర్శనం కాలేదు" అన్నాడు.

"ఆ కోట పురట్ల తోట విషయమై ఆ రాజుల్తో ఒచ్చిన పేచీ తెవుల్చుకునొచ్చేసరికి, మూడు అయింది. ఇలా పడుం వాల్చి అలా లేచేసరికి, ఇదుగో ఈ వ్యవహారం. తెల్లా రెళిపోతున్నారు. వారంరోజుల్లో ఒస్తారు మళ్ళీనూ. అప్పుడు కలుద్దురు" అన్నాడు రామకోటయ్య బయల్దేరడానికి సిద్ధమవుతూ.

"వెనక వారొచ్చినప్పుడూ, నో భోగట్టా నాకవు చెయ్యమని అడిగాన్లే. ఎప్పుడొచ్చినా వూర్లో దత్తుడి గారింట్లో మకాం చేసేవారు సిద్ధప్పగారు —దత్తుడు గారు వూర్లో లేపోబట్టి ఈ సారి వారి దర్శనం కాలేదు" కరణం అన్నదానికి —

"మరే — సెలవిప్పించండి, ఒస్తాం మరి"— అని, నా వేపు చూసి,

"పదం డెళ్దాం"అనాడు రామకోటయ్య.

బంగళాకి తిరిగొస్తున్నప్పుడు రామకోటయ్య ద్వారా విన్న అతి ముఖ్యమైన సంగతి ఏమిటీ అంటే—

అటు నెల్లూరు మండలంనుంచి ఇటు కోస్తా మండలం వరకూ వున్న ఎక్కడెక్కడి సరుగుడు తోటల్నీ, ఆయా స్వంతదార్లతో సంప్రదించి, వాళ్ళ దగ్గిర నో ధరకి తనపేర్న ఖాయ పెట్టేసుకుని అందునిమిత్తమయిన ఖర్చులూ, వారి కిచ్చిన డబ్బుకి నెల కయిదు రూపాయల్లెక్కన ధర్మవడ్డీ అందు మీద అంతో ఇంతో లాభమూ, వేసుకుని, ఇలా మారు బేరం చేస్తూ వుంటారు సిద్ధప్పగారు.

మూలవిరాట్టూ భక్తుడూ, ఒకర్నొకరు చూసుకోవాల్సిన అవసరం లేకుండా అన్నీ తానే అయి చూసుకునే సుప్రసిద్ధ దళారీటు, ఈ సిద్ధప్ప గారు.

చిక్కులు పడిపోయిన ముడి విడేవేళకు—

బంగారంలా, మెరిసిపోయే వెన్నెల వెలుగుతో, మెరిసిపోతూ బంగళా అరుగు మీద కొచ్చేం.

సిద్ధప్పగారూ, ఆ మూడో మనిషి తప్ప, విశ్వనాథం కనపళ్లేదు.

"ఏడీ మావాడూ?" అడిగాను, ఖాలీగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ.

"ఒస్తారొస్తారు" అన్న సిద్ధప్పగారి నోట్లోంచొచ్చిన గాలి అదో వాసన వేసింది.

అప్పటిగ్గానీ —

ఎదురుగా ఉన్న టీపాయ్ మీద—

జరుగుతోన్న కార్యక్రమాలకి —


సాక్షీభూతంగా —


నిల్చునున్న —

సగానికొస్తైగా, తనని తాను ఒలకబోసుకుని—







అర్ధనగ్నంగా ఉన్న సీసా —
నా కళ్ళ బడలేదు.

ఆ మూడో మనిషి రెండు గ్లాసులతో, ఆ సీసాని మరింత నగ్నంచేసి,

ఒకటి రామకోటయ్య కిచ్చి, రెండోది నా కివ్వబోతూ—

"తీసుకోండి" అన్నాడు.

"మీరు కానీయండి — నా కలవాటులేదు" అన్నాను.

"అలవాటుదేముందండీ — చేసుకోడం నిమిషాల్లో పని" అన్నాడు రామకోటయ్య. తన కిచ్చిన గ్లాసుని వొకేఒక్క గుక్కలో ఖాళీచేస్తి.

ఈ మహాయజ్ఞం ఎప్పటికి పూర్తవుతుందో?
నాకు విపరీతంగా వేస్తోంది ఆకలి—
విశ్వనాథంచూస్తే అయిపులేడు.

వీళ్ళందర్నీ వదిలి వాడు వెలగబెడుతోన్న రాచకార్య మేమిటో?

"గురువుగారూ — మాకోసం ఆగక్కర్లేదు, మీరు భోజనం చేస్తానంటే ఏర్పాటు చేయిస్తాను" అన్నాడు రామకోటయ్య మూడోగ్లాసు చేతిపట్టుకుని.

"అలాగే — విశ్వనాథం కూడా వస్తే ..." అన్నాను.

"వస్తాడు. ఈ లోపల మీరు కానీయండి—" సిద్ధప్పగారు అని, ఆ వెంటనే, వాచ్‌మేన్‌ని కేకేసి పిలిచి, వంటవాడితో చెప్పి, నాకు భోజనం వడ్డించమన్నారు.

వాడు అయిదు నిమిషాల్లో తిరిగొచ్చి నన్ను రమ్మన్నాడు.

బంగళా వెనుక అరుగు మీద కూర్చుని భోంచేస్తున్నాను.

ఏర్పాట్లు బాగున్నా యనుకుంటూ —భోజనం ఆఖరి ఘట్టంలో కొచ్చే వేళకి —
మధ్య గది తలుపులు తెరుచుకున్నాయి —
ఈ బంగళా కొచ్చిన మొదట్లో —
చీకట్లో కరిగిపోతూ కనిపించిన —
మల్లె పూలు —
వెనక అరుగు మెట్లు దిగుతూ —
వెన్నెల్లో పక్కుమని నవ్వి —
అంతలోనే మాయమయ్యాయి.
అయితే
అప్పటి కవి విచ్చీవిడని మొగ్గలు
ఇప్పటి కవి బాగా విచ్చుకున్న పువ్వులూ!
అవి వెళ్ళిన వైపుకి
వీసిన గాలి
ఆ వాసనని పులుముకుని అరుగంతా ఆక్రమించుకునే సరికి నా భోజనం పూర్తయింది,
ముందరుగు మీద కొచ్చేసరికి,
కుర్చీలో కూర్చునున్న విశ్వనాథం మొహం మీదికి పాకిన వెన్నెట్లో
వాడి కళ్ళు అలిసి పోయివుండటం
నేనో కుర్చీలో కూర్చుంటూ గుర్తు పట్టాను.

"ఎంత సేపయింది వచ్చి నువ్వు" అన్నాడు విశ్వనాథం నవ్వు చూసి.

ఆ మాటలు ముద్దగానూ, తడబడుతూనూ, వినిపించాయి నాకు.

"నా రావడమూ, భోజనం చెయ్యడమూ అయింది ఇప్పుడే" నా తరపున సమాధాన మిచ్చాడు రామకోటయ్య.

"మనమూ భోజనాలు చేసేద్దాం" అన్నాడు సిద్ధప్పగారు.

"ఇదిగో ఆ వ్యవహారం పూర్తి చేసుకుని" అన్నాడు మూడో మనిషి రామకోటయ్య వైపు చూస్తూ.

చప్పున కాగితాలు తీసి, కలం తెరిచి, సిద్ధమయాడు రామకోటయ్య.

'ఏం చేద్దామని' మాట వరసకయినా అడక్కుండా పెట్టమన్న చోటల్లా ధరాళంగా పెట్టేశాను సంతకాలు.

సిద్ధప్పగారి సంతకాలూ అవగానే

మూడో మనిషి వో పొక్కి సంతకం పడేసి, నా కిస్తూ.

"మీరో పొట్టి సంతకం చెయ్యండి సార్" అన్నాడు.

అప్పుడు చూసాగ్గాని తెలీలేదు ఆ మూడో మనిషి పేరు ఆదిశేషయ్యని.

"కరణంగారి చేత పెట్టిస్తే బాగుంటుంది" అన్నాను.

"ఇవి ఖరారు కాయితాలే కదా రాత మూలకంగా


# లిటిల్ ఫ్లవర్ స్కూల్, ముదినేపల్లి - 521 325

(గుడివాడ తాలూకా, కృష్ణా జిల్లా)

(ఇంగ్లీష్ మీడియం) స్థాపితం 1968

★

- నర్సరీనుండి 10 వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన... ... ...
- 5 నుండి 15 సంవత్సరముల బాలబాలికలకు ప్రవేశం... ... ...
- చక్కని హాస్టల్ సౌకర్యములు ... ... ...
- జూన్ నెలలో అడ్మిషన్లు .... ....
- ఇంతవరకు మేము వరుసగా 7 సంవత్సరముల నుండి 7, 10 తరగతుల పరీక్షలకు పంపించిన విద్యార్థులు నూటికి నూరుమంది కృతార్థులు.
- 7 వ తరగతి తెలుగులో చదివినను 8 నుండి ఇంగ్లీషు మీడియంలో తెలివైన విద్యార్థులకు ప్రవేశం ఇవ్వబడును.

B.S.S.S. ప్రసాద రావు B.A., B.Ed.,
ప్రిన్సిపాల్.

అనుకుందావని కానీ బయానా తీసుకోవటానికి ఈ రాత కోత లక్కర్లేదు ఆ మాట కొస్తే మొత్తం డబ్బిచ్చేప్పుడూ, కరణం లేకుండా పనే జరగదూ" అన్నాడు రామకోటయ్య. నేను విశ్వనాథం వంక మాటాడకుండా చూశాను.

"ఏడ్వాన్సే కదా" అన్నాడు.

" అంతే" అని సంతకం పెట్టేశాను.

ఓక చిన్న బ్రీఫ్‌కేస్ తెరిచి, మూడు వంద రూపాయల కట్టలు తీసి, సిద్దప్పగారి చేతి కిచ్చాడు విశ్వనాథం.

నొక్క క్షణం నుంచో లేదు ఆ ముగ్గురూ మరి.

వాళ్ళ భోజనా లయ్యాయి. కబుర్లు సాగుతున్నాయి.

ఆరుబయట వెన్నెల్లో మంచం మీద పడుకున్న నా కళ్ళకి నిద్ర ముంచు కొచ్చేసింది.

బాగా తెల్లారేక కానీ తెలివి రాలేదు.

అదీ మొహం మీదకి ఎండ పొడుచుకు రాబట్టే బంగళా అంతా నిర్మానుష్యంగా, నిశ్శబ్దంగా ఉంది!

చుట్టూ చూసిన నా చూపుకి విశ్వనాథమూ దొరకలేదు.

అందుబాట్లో ఉన్న కానుగచెట్టు మంచి వో పుల్ల విరిచి నోట్లో పెట్టుకుని బంగళా గదులన్నీ వెతికితే ఒక గదిలో విశ్వనాథం గుర్రు పెడుతున్నాడు వాడి మంచం మీద.

రాత్రి వెన్నెట్లో పక్కుమని నవ్విన

మల్లె పూలు

నలిగి, వాడి కళావిహీనంగా

పక్క మీద, అక్కడోటి అక్కడోటి పడు న్నాయి.

అప్పటి గ్గానీ

నా ఆలోచన కో ఆకారం ఏర్పడ లేదు.

మరో ఆలోచన రానీకుండా

వాణ్ణి తట్టి లేపాను.

లేచిన వాడు నా మొహం పక్క సరిగ్గా చూళ్ళేక పోవడం గమనించి

"వాళ్ళెళ్ళి పోయారా?" చాలా మామూలుగా అడిగాను.

"ఆ తెల్లార్జాముని. నిన్ను లేపారు కానీ నువ్వు మంచి నిద్రలో ఉన్నావు"

తెల్లార్జాము దాకా వాళ్ళెవరూ నిద్ర పోలేదన్న సంగతి ఈ ముక్కతోనూ వీడి మొహంలోనూ తెలుస్తూంది.

"మన పూ బయల్దేరుదానా" వచ్చిన పనయి పోయింది కదా న్న ధోరణిలో అన్నాను.

"ఇదుగో" అంటూ లేచాడు.

కాల్యాలు కానిచ్చి కాఫీ పుచ్చుకుని, బయలుదేరి రోడ్డు మీద కొచ్చాకా "కరణంగారి చెవి నో ముక్క పడేసి వెళదామా?" అన్నాను ఎందుకేనా మంచిదని.

"మళ్ళీ రావాలి గదా ఆయన్ని చూడకుండానూ ఆయన కివ్వాలిసిం దివ్వకుండానూ కర్ర కదిలించటం ఎలానూ జరగదూ" అన్నాడు విశ్వనాథం బస్సు రోడ్డుకి దారి తీస్తూ.

బస్సు రోడ్డు చేరే వరకూ మరి మాటాల్లేదు నేను.

అనుకోకుండా జరుగుతాయంటారే

అలా జరిగింది

బస్సు రోడ్డు మీద కరణంగా రుండటవు!

పలకరిద్దా మనుకునేంతలో

మేం వెళ్ళాల్సిన వైపు నుంచి వచ్చి ఆగిన బస్సు లోంచి

దిగిన పెద్దమనిషిని చూసి చూడగానే

"అదేమిటి సిద్దప్పగారూ! ఎలమంచిల్లో రైలందలేదా?" అంటూ ఆశ్చర్య పోయిన కరణంతో—

"ఎలమంచిల్లో రైలు అందట మేంటి దిగితేనూ" అన్నాడా పెద్దమనిషి మరింత ఆశ్చర్యంగా.

అంతవరకూ

అసలు ప్పగారి మొహమన్నా చూసెరగని

మా ాథం మొహంలో

క్షణాని ' రకంగా మారే

రంగుల తీరూ

నా వర్ణన కెప్పటికీ అందనిదే. ✱




దీ వైశ్యా బ్యాంకు
స్వర్ణోత్సవ క్యాష్ సర్టిఫికేట్లు

వైశ్యా బ్యాంకు స్వర్ణోత్సవ క్యాష్ సర్టిఫికేట్లు కొద్దిమాత్రం అదృష్టమున్నా మీకు లక్షరూపాయల బ్రహ్మాండమైన బంపర్ బహుమతి లభించవచ్చు

మీ పెట్టుబడిని వడ్డీతో సహా తిరిగి ఇవ్వడమే కాక మీకు ఎంతో డబ్బు రాగల అవకాశమూ ఉంది ఈ రోజే స్వర్ణోత్సవ క్యాష్ సర్టిఫికేట్లను పొందడానికి నిర్ణయించండి।

16 లక్షల బహుమాన మొత్తములో 10 డ్రాలు జరుగును ఈ డ్రాలలో 255 బహుమానములు

ప్రతి డ్రాలో మీ బహుమానవివరమును క్రింద ఉన్న అదృష్ట కోటావటంలో చూడండి.

| | | | | |
|---|---|---|---|---|
| I | బహుమతి | Rs. 50,000 | (ఒకటి) | Rs. 50,000 |
| II | బహుమతి | 25,000 | (ఒకటి) | 25,000 |
| III | బహుమతి | 10,000 | (ఒకటి) | 10,000 |
| IV | బహుమతి | 5,000 | (రెండు) | 10,000 |
| V | బహుమతి | 2,500 | (అయిదు) | 12,500 |
| VI | బహుమతి | 1,000 | (పదిహేను) | 15,000 |
| VII | బహుమతి | 500 | (ముప్పయి) | 15,000 |
| VIII | బహుమతి | 100 | (రెండువందలు) | 20,000 |

మీకు
అదృష్టమూ
కలసి రావాలి

దీ వైశ్యా బ్యాంకు లిమిటెడ్
అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు : 72, సెయింట్ మార్క్స్ రోడ్డు, బెంగుళూరు-560 001

చైర్మెన్ : ఓ. కె. కె. భగవత్